10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 19 సెప్టెంబర్ 2024 పేజీలు 8



మల్లంపేట్ కేవిఆర్ లేఅవుట్‌లో పార్కు స్థలంలో హెచ్ఎండిఏ అనుమతుల నిర్మాణం..

# కేవిఆర్ లేఔట్ పార్కుల కబ్జాపై..

# ఫలించిన బీజేపీ పోరాటం

## కేవిఆర్ వెంచర్ నిర్వాహకుని పేరుతో..! 10 పార్కు స్థలాలు విక్రయించిన నకిలీ కేటుగాళ్ళు..

- దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీలో పార్కుస్థలాల కుంభకోణం..
- రూ.100 కోట్లు విలువైన పార్కుస్థలాల కబ్జాలో కీలక నిజాలు వెలుగులోకి..
- వెంచర్ నిర్వాహకులు ఏవి రామరాజు పేరుతో.. ముత్తు అనే నకిలీ వ్యక్తి రిజిస్ట్రేషన్‌లు..
- కేవిఆర్ లేఅవుట్ వేసిన నిజమైన ఏవి రామరాజు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు..
- పలు సెక్షన్‌ల కింద (ఎఫ్ఐఆర్ 737/2024) కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు..
- గాజులరామారం కాల్పుల కేసు నిందితుడు నరేష్ పార్కుస్థలాల కబ్జాలో ఉన్నట్టు అనుమానాలు..
- బీజేపీ నాయకులు, ఓ విలేఖరిపై దాడి కేసులోనూ నరేష్‌పై కేసులు..
- ఓ ప్రజాప్రతినిధికి అనుచరుడిగా నరేష్ ఉన్నట్లు బీజేపీ నేతలు ఆరోపణలు..


**మాధవ్ పత్తి..**
**మేడ్చల్ జిల్లా బ్యూరో,**
**పెన్ పవర్, సెప్టెంబర్ 18:**

దుండిగల్ మండలం, మున్సిపల్ పరిధిలోని చెరువులు, కట్టుకాలువలు, ప్రభుత్వ భూములతో పాటు.. ప్రైవేటు లేఅవుట్‌లోని పార్కు స్థలాలకు సంబంధిత అధికారులే సూత్రదారులుగా వ్యవహరిస్తున్నట్లు స్పష్టమవుతుంది.. ముఖ్యంగా రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, హెచ్ఎండిఏ అధికారులు చేసిన తప్పులను సరిదిద్దుకోకపోగా..! చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి మరిన్ని తప్పులు చేస్తున్నారు.. చట్టప్రకారం ఒకసారి ఇచ్చిన అధికారుల నివేదికలు, నోటీసులను కూడా బేఖాతర్ చేస్తూ..! తమ చేతివాటానికే ప్రాధాన్యత ఇస్తున్నారు.. అందుకు జిల్లా ఉన్నతాధికారులు సైతం పట్టించుకోకుండా..! బెల్లం కొట్టిన రాయిలా సైలెంట్‌గా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.. ఒక్క దుండిగల్ మండలంలోనే వేలకోట్లు విలువైన ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు గురవుతుంటే..! జిల్లా యంత్రాంగం చోద్యం చూస్తుంది.. కబ్జాదారులకు కట్టబెట్టడం కోసమే ప్రభుత్వ యంత్రాంగం విధుల్లో ఉందా అనే అనుమానాలను రేకెత్తిస్తుంది.. బహుదూర్‌పల్లి 227 ప్రభుత్వ భూమి కబ్జాతో సీసీరోడ్డు.. బొబ్బాఖాన్ చెరువు నాలా ఆక్రమణలో ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు. డి.పోచంపల్లి కుడికుంట చెరువులో అపార్ట్‌మెంట్ నిర్మాణం.. మల్లంపేట్ సర్వే నెం.170 ప్రభుత్వ భూమి కబ్జా.. కేవిఆర్ లేఅవుట్‌లో పార్కుస్థలాల కుంభకోణం వరకు అధికారుల కనుసన్నల్లోనే అంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..




దుండిగల్ పియస్‌లో ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు..

-2లో




మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీ లేఅవుట్‌లో స్పష్టంగా పార్కుస్థలాలు..

# రెండుగా చీలిన గులాబీ పార్టీ..



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 18:** బీఆర్ఎస్‌కు దెబ్బ మీద దెబ్బ తగులుతోందా? ఎమ్మెల్యేలు అరికపూడి గాంధీ- కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై కారు పార్టీలో అంతర్గత ప్రకంపనలు కొనసాగుతున్నాయా? ఈ ఎపిసోడ్‌లో గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు ఎందుకు దూరంగా ఉన్నారు? అధినేత ఉండమన్నారా? తమ కుర్చీ కిందకు నీళ్లు రాకుండా ఎమ్మెల్యేలు దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారా? అధినేత కేసీఆర్ సైలెంట్ వెనుక కారణం అదేనా? దీన్ని హ్యాండిల్ చేయమని కేటీఆర్ అప్పగించారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలు అరికపూడి

-3లో


# రాజీవ్ గాంధీ విగ్రహంపై రాద్ధాంతం...

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 18:** అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు, ప్రశ్నలు సహజం. ఆరోపణలు కూడా ఉంటాయి. ఇవన్నీ ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉండటం ప్రజాస్వామ్యానికి అవసరం. ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వాన్ని నిలబెట్టడం.. తప్పు చేస్తే ప్రజా కోర్టులో బోనెక్కించడానికి ప్రతిపక్షం పని చేయాలి. కానీ, ప్రతిపక్షం అయినంత మాత్రానా ప్రభుత్వంపై అక్కర్లేని ఆరోపణలు, అనవసర రాద్ధాంతాలు చేయాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఏ పనికి శ్రీకారం చుట్టినా అడ్డుతగిలి ఆటంకపరచాల్సిన


-3లో



# కేవీఆర్ లేఔట్ పార్కుల కబ్జాపై.. ఫలించిన బీజేపీ పోరాటం..




మల్లంపేట్ కేవీఆర్ లేఅవుట్‌లో ఒరిజినల్ డాక్యుమెంట్..




కబ్జాదారుల పోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్‌ల డాక్యుమెంట్..



పార్కుస్థలంలో మరో అక్రమ నిర్మాణం..ఫైల్ ఫోటో..




## కాల్పుల ఘటన నిందితుడే.. పార్కుస్థలాల కబ్జాదారుడు:బీజేపీ..

మల్లంపేట్ కేవిఆర్ లేఅవుట్‌లోని 10 పార్కుస్థలాలు కబ్జా వ్యవహారంలో, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ఉన్నట్లు బీజేపీ ఆరోపణలతో స్పష్టమవుతుంది..

ఆగస్టు 28 రాత్రి గాజులరామారం ఎల్ఎన్ బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులపై కాల్పుల ఘటన నిందితుడు నరేష్‌కి,పలు ప్రభుత్వ భూములు, పార్కుస్థలాల కబ్జాల్లోనూ కీలక పాత్ర పోషించినట్లు బీజేపీ నేత ఆకుల సతీష్ పేర్కొన్నారు..

మల్లంపేట్ కేవిఆర్ లేఅవుట్‌లో 10 పార్కుస్థలాల కబ్జా, వెంచర్ నిర్వహకుల పేరుతో పోర్జరీ సంతకాలతో రిజిస్ట్రేషన్‌లు..! బీజేపీ నేతలు, మరియు ఓ విలేఖరిపై దాడులు..! గాజులరామారం కాల్పుల ఘటన అనంతరం, పలు ఫిర్యాదులతో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డిని కలిసి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయగా..! తక్షణమే స్పందించిన డీసీపీ కోటిరెడ్డి ఐపీఎస్, మలంపేట్ కేవిఆర్ లేఔట్ పార్కుల కబ్జా, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లపై దర్యాప్తు జరపమని ఆదేశించారని సతీష్ తెలిపారు..

**పార్కుస్థలాల కబ్జాదారునిపై గతంలో పలు కేసులు ఉన్నప్పటికీ.. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధి ఇలాంటి అక్రమార్కులను పెంచి పోషించి బయటకు తెలియకుండా జాగ్రత్త వహించారు.. గాజులరామారం కాల్పుల ఘటనతో నిందితుడు నరేష్ వ్యవహారం బట్టబయలు అయింది.. మరోవైపు మల్లంపేట్ పార్కుస్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సహకరించిన సబ్ రిజిస్ట్రార్ (ఎస్ఆర్వో)..! దుండిగల్ కమిషనర్ పాత్ర ఉందని బీజేపి నేత సతీష్ ఆరోపిస్తున్నారు.. నిందితుడు నరేష్ అండ్ గ్యాంగ్ అక్రమ ఆయుధంతో కాల్పులు జరిపి దొరికిపోయాడు.. రిమాండ్‌లో ఉన్న వీరిపై పూర్తిస్థాయి విచారణ జరిపి, వీరి వెనక ఉన్న ప్రజాప్రతినిధుల పాత్రపై కూడా విచారణలో తేల్చాలని డీసీపీ కోటిరెడ్డిని కోరారు.. అదేవిధంగా నరేష్ కొనుగోలు చేసిన తుపాకీ ఎవరికోసం తెచ్చారు అనే దానిపై లోతైన విచారణ జరపాలని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ కోరారు.. గతంలో నరేష్ అరాచకాలు, అక్రమ ఆయుధంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన విషయంపై విచారణ చేపట్టి..! భవిష్యత్తులో నరేష్ మళ్లీ నేరాలు చేయకుండా అరికట్టడానికి డీసీపీ కోటిరెడ్డి చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధకు సతీష్ అభినందనలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అరుణ్, ముఖేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..**

మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ మున్సిపల్ పరిధి మల్లంపేట్ కేవిఆర్ వ్యాలీ లేఔట్‌లో..! సుమారు రూ.100 కోట్లు విలువైన పార్కుస్థలాల కబ్జాల్లో..! గాజులరామారం బార్ అండ్ రెస్టారెంట్‌లో కాల్పుల కలకలం రేపిన నిందితుడు, బీఆర్ఎస్ నాయకుడు నరేష్‌తో పాటు మరికొందరు ఉన్నట్లు, తేటతెల్లం అయిందని బీజేపీ నాయకులు ఆరోపించారు.. ఈ పార్కుస్థలాల కబ్జా వ్యవహారంలో ఇద్దరు ప్రజాప్రతినిధులు తెర వెనుక ఉన్నట్లు, స్పష్టమవుతుందని నిజాంపేట్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.. దాదాపు 100 కోట్ల విలువైన 10 పార్క్ స్థలాలు కబ్జా చేసుకునేందుకు.. ఓవైపు కోర్టును తప్పుదోవ పట్టిస్తూ..! మరోవైపు ఏవి రామరాజు పేరుతో..! ఆయన ఫోటోతో ముత్తు అనే వ్యక్తితో పార్కు స్థలాలు శ్రీకాంత్ సాహు అనే వ్యక్తికి విక్రయించారని..! పలుమార్లు జిల్లా కలెక్టర్‌కి, దుండిగల్ కమిషనర్‌కి ఫిర్యాదు చేసినట్లు బీజేపీ నేత ఆకుల సతీష్ తెలిపారు.. దీంతో అప్పట్లోనే అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీస్) అభిషేక్ అగస్త్య ఉత్తర్వులతో.! పార్క్ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలకు సంబంధించి అనుమతులు రద్దుచేసి కూల్చివేతలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించినా చర్యలు తీసుకోలేదని సతీష్ ఆరోపించారు..! ఇద్దరు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు చర్యలను అడ్డుకోవడంతో సైలెంట్ అయినట్లు తెలుస్తుందని స్పష్టతను ఇచ్చారు.. అనుమతులు రద్దు చేసి కూల్చివేయాలని అడిషనల్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ..! దుండిగల్ కమిషనర్ అమలు చేయకుండా,బీఆర్ఎస్ నాయకులకి అనుకూలంగా పనిచేస్తున్నారని ఆరోపిస్తూ..! దానిపై హైడ్రా కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు..

## పార్కుస్థలాల కబ్జా వ్యవహారంలో నరేష్‌పై కేసునమోదు..

డీసీపీ కోటిరెడ్డి ఆదేశాలతో విచారణ సమయంలోనే..! కేవిఆర్ లేఅవుట్ వేసిన నిజమైన వెంచర్ నిర్వాహకులు ఏవి రామరాజు దుండిగల్ పోలీసులను ఆశ్రయించారు..!పోర్జరీ సంతకాలతో అక్రమ రిజిస్ట్రేషన్‌లపై ఏవి రామరాజు ఫిర్యాదు, మేరకు దుండిగల్ పోలీసులు పలు సెక్షన్‌ల కింద (ఎఫ్ఐఆర్ 737/2024) కేసు నమోదు చేసి విచారణ జరుపుతునారు.. కాల్పుల కేసు నిందితుడు నరేష్ గతంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలపై దాడుల్లో నిందితుడు.. 2022లోనూ సర్వే నెం.170 ప్రభుత్వ భూమి కబ్జాపై వార్తా సేకరణకు వెళ్ళిన ఓ పత్రికా విలేఖరిపై దాడి కేసులోను నరేష్‌పై కేసునమోదు అయింది.. అంతేకాక సదరు నిందితుడు నరేష్ ఓ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధికి కుడి భుజంగా వ్యవహరిస్తూ..! బెదిరింపులు లాంటి వ్యవహారాల్లో నరేష్ కీలక పాత్ర ఉందని బీజేపీ నిజాంపేట్ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ తెలిపారు..





పార్కు స్థలాల కబ్జాపై దుండిగల్ మున్సిపల్ అధికారుల సర్వే..ఫైల్ ఫోటో

# రెండుగా చీలిన గులాబీ పార్టీ..

- మొదటి పేజీ తరువాయి

గాంధీ– కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై గ్రేటర్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. ఈ విషయాన్ని హరీష్‌రావు, కేటీఆర్‌లు మాత్రమే స్పందించారు. దీన్ని శాంతిభద్రతల ఇష్యూగా డైవర్ట్ చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే ప్రాంతీయం చిచ్చు ప్రజల్లోకి వెళ్లిపోయింది. దీంతో గ్రేటర్ పరిధిలోని ఎమ్మెల్యేలు అంటీముట్టనట్టుగా ఉంటున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో 16 స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. రీసెంట్‌గా జరిగిన ఉప ఎన్నికల్లో సికింద్రాబాద్ కంటోన్మెంట్ జారిపోయింది. 15 సీట్లకు గాను ఖైరతాబాద్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేలు పార్టీ మారినట్టు కారు పార్టీ కీలక నేతలు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో ఆ సంఖ్య 12కి పడిపోయింది.ప్రాంతీయం మాటల ఎపిసోడ్ తమ ఓటు బ్యాంకు మీద ప్రభావం చూపుతుందే మోనని భయపడుతున్నారు మిగతా ఎమ్మెల్యేలు. కౌశిక్‌రెడ్డి ఇంటి ఘటన తర్వాత ఆయనను పరామర్శించేందుకు గ్రేటర్ పరిధిలోని మిగతా ఎమ్మెల్యేలు కలిసి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కానీ విడివిడిగా వెళ్లారు. ఏ ఒక్కొక్కరుగా నోరు మెదపలేదు. మీడియా ముందు మాట్లాడే ప్రయత్నం చేయలేదు.గ్రేటర్‌లోని ప్రతీ నియోజకవర్గంలో గెలుపు ఓటములు శాసించే స్థాయిలో ఆంధ్రా ఓటర్లు ఉన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పరువు కాపాడింది వాళ్లే. ఈ సమయంలో కౌశిక్‌రెడ్డికి అనుకూలంగా మాట్లాడి ఇరుక్కోవడం ఎందుకని భావిస్తున్నారట. ఈ విధంగా తమ కుర్చీ కిందకు నీళ్లు తెచ్చుకోవడం కంటే.. దూరంగా ఉండడమే బెటరని దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు నిర్ణయానికి వచ్చినట్టు ఆ పార్టీ అంతర్గత సమాచారం.పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. రేపటి రోజున మరి కొందరు ఎమ్మెల్యేలు కారు దిగి అధికార పార్టీ గూటికి చేరుతారనే వార్తలు జోరందుకున్నాయి. ఈ ఇష్యూని హ్యాండిల్ చేయమని కేటీఆర్‌కు అధినేత కేసీఆర్ అప్పగించినట్టు ఆ పార్టీ నుంచి ఓ ఫీలర్ బయటకు వచ్చింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో యువనేత ప్రత్యేకంగా మాట్లాడుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారం కారు పార్టీలో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# రాజీవ్ గాంధీ విగ్రహంపై రాద్ధాంతం...

- మొదటి పేజీ తరువాయి

పనీ లేదు. అనవసర వాద ప్రతివాదనలు చేస్తూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టించడాన్ని ఎవరూ హర్షించరు. ఇప్పుడు విగ్రహంపై బీఆర్ఎస్ చేస్తున్న గొడవపై ఇలాంటి కామెంట్లే వినిపిస్తున్నాయి.కొత్త సచివాలయంలో తాము ఒక ఐలాండ్ ఏర్పాటు చేశామని, అందులో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తాము ఆలోచించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని దశాబ్ది వేడుకల్లో ఆవిష్కరించాలని తాము భావించినట్టు చెప్పారు. ఇక్కడో గమ్మత్తు విషయమేమిటంటే.. బీఆర్ఎస్ ప్రకారం తెలంగాణ దశాబ్ది(నవాబ్ది) ఉత్సవాలు జరిగిపోయాయి. తొమ్మిదేళ్లకే నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలంటూ వేడుకలు నిర్వహించింది, అది వేరే విషయం. తెలంగాణ తల్లి విగ్రహం కోసమని.. ఇప్పుడు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఎందుకు అభ్యంతర పెడుతున్నారనేది కాంగ్రెస్ నుంచి వినిపిస్తున్న ప్రశ్న. తెలంగాణ తల్లి కొలువుదీరాల్సిన చోట ప్రతిష్ఠించిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సకల మర్యాదలతో తొలగించి గాంధీ భవన్‌కు పంపుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. వారు ఏం చేసుకున్నా తాము వెనక్కి తగ్గబోమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇది చేసి తీరుతామన్నారు.తాము తెలంగాణ తల్లి విగ్రహానికి వ్యతిరేకం కాదని, ఇంకా చెప్పాలంటే.. ఈ డిసెంబర్ 9వ తేదీన ఇదే సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని, అది తమ బాధ్యత అని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేసేశారు.

డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ ఏర్పాటుపై నాటి కేంద్ర ప్రభుత్వం తొలి ప్రకటన చేసింది. అదే రోజు సోనియా గాంధీ జన్మదినం కూడా. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఈ రోజే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు ముహూర్తం ఫిక్స్ చేసింది.పదేళ్లు అధికారంలో ఉండి కూడా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయని బీఆర్ఎస్‌కు ఇప్పుడు తాము సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టగానే ఆ విషయం ఎందుకు గుర్తుకు వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. నాటి బీఆర్ఎస్ సర్కారు పెట్టకపోయినా తాము తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి తీరుతామని స్పష్టం చేశారు. అలాంటప్పుడు తెలంగాణ తల్లికి అవమానం జరిగిందని, పాలాభిషేకాలతో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నిరసనకు పిలుపు ఇవ్వడంతో ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలని కాంగ్రెస్ శ్రేణులు విమర్శిస్తున్నాయి.రాజీవ్ గాంధీ కాంగ్రెస్ నాయకుడనే ఒకే ఒక్క కారణంతోనే బీఆర్ఎస్ ఆయన విగ్రహాన్ని వ్యతిరేకిస్తున్నదని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నాయి. కానీ, ఆయన పూర్వ ప్రధాని కూడా.. దేశంలో టెక్నాలజీకి దారులు వేసిన దార్శనికుడని, దేశాభివృద్ధికి పాటుపడిన మహా నాయకుడని,

దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబం ఆయనదని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందాలని, గ్రామాలు సాధికారత సాధించాలనే ఆలోచనతో గ్రామ పంచాయతీ వ్యవస్థలో కీలక మార్పులు తెచ్చిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడంలో తప్పేమీ లేదని, ఆయన కృషిని స్మరించడంలో పొరపాటేమీ లేదని వివరిస్తున్నారు. బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నదని మండిపడుతున్నారు.

# మళ్లా సోషల్ మీడియాలో అమృత

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ నల్గొండ, సెప్టెంబర్ 18:**సోషల్ మీడియాలో తన వస్త్రాధారణపై, మీమ్ పేజెస్ లో విపరీతమైన ట్రోలింగ్ జరిగింది..!! తనపై అసభ్యకరమైన పోస్ట్ లు పెట్టిన ఎఆ లను గుర్తించి,వాటిపై మిర్యాలగూడ పోలీస్ స్టేషన్లో.. అమృత ఫిర్యాదు చేశారు...!! ఇది తెలిసిన కొంత మంది,తమ ఎఆ లోంచి ఆ పోస్ట్ లను వెంటనే డిలీట్ చేసారు..!! మిర్యాలగూడ కు చెందిన అమృత, అదే ఏరియాలో బాగా డబ్బు, పేరు ఉన్న మారుతీరావు కూతురు..!! అయితే చిన్నప్పటి నుంచి గారాబంగా పెంచిన తన కూతురు, వేరే కులానికి చెందిన ప్రణయ్ అనే అబ్బాయిని ప్రేమించింది..ఈ విషయం తెలిసిన మారుతీరావు వాళ్ళ పెళ్లికి అంగీకరించకపోవటంతో... అమృత ప్రణయ్ కులాంతర వివాహం చేసుకోవాల్సి వచ్చింది..! పరిస్థితుల్లో అమృత తన కుటుంబంతో విడిపోయి దూరంగా ఉంటూ,ప్రణయ్ వాళ్ళ ఇంట్లోనే ఉండేది..కొంత కాలం తర్వాత గర్భవతిగా ఉన్న అమృత హాస్పిటల్ కి చెకప్ కోసం వెళ్తుండగా.. హాస్పిటల్ సమీపంలో..ప్రణయ్ ని.. పదునైన కత్తితో వెనువెంటనే మెడ భాగంలో పోట్లు పొడిచారు..దానితో ప్రణయ్ అక్కడికక్కడే కుప్పకూలి, ప్రాణాలు విడిచాడు.. తర్వాత ఈ హత్య,తన తండ్రి మారుతీరావే చేయించానని పోలీసుల ముందు లొంగిపోయారు... ఏమైందో తెలియదు.. బెయిల్ మీద విడుదల అయిన తర్వాత ఆత్మహత్య చేసుకుని చనిపోయారు..!! . ఎవరి అజెండా వారిదే అప్పట్లో...ఇదొక పెద్ద ఉద్రిక్తతకు దారితీసింది.. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా స్పందించి,పరామర్శకు వచ్చి, డబుల్ బెడ్రూం ఇళ్ళు, మరియు గవర్నమెంట్ ఉద్యోగం ప్రకటించారు ..!! సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉంటూ... అప్పటి నుంచి కొంత కాలం సోషల్ మీడియా కు దూరంగా ఉంటూ వస్తున్న అమృత,ఈ మధ్య రెగ్యులర్గా ఆక్టివ్ గా ఉంటూ...తన ఫ్యామిలీ, లైఫ్ స్టైల్ గురించి అప్డేట్స్ ఇస్తుంది..!! అయితే...ఇది నచ్చని కొందరు... ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ ఉండేవారు..కానీ.. నిన్న తను ఈ విషయం సీరియస్ గా తీసుకుని పోలీసులకు కంప్లైంట్ ఇచ్చింది..!!

## ఇద్దరి గొంతు కోసిన దుండగులు

మేడ్చల్ పెన్‌పవర్ సెప్టెంబర్18: డ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. .మేడ్చల్ మున్సిపల్ పరిధిలో కిష్టాపూర్ గ్రామ లో గుర్తు తెలియని వ్యక్తులు ఇద్దరిని గొంతు కోసారు. ఒక్కరి పరిస్థితి విషమంగా వుంది. మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. బీహార్ కు చెందిన పవన్ కుమార్ ,సంతోష్ కిష్టాపూర్ లో నివాసం ఉంటున్నారు. సంతోష్ పరిస్థితి విషమంగా వుండడంతో నగరంలోని ఆస్పత్రికి తరలించారు. బుధవారం తెల్లవారుజామున 4గంటలకు ఘటన జరిగింది. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రేషన్ కార్డులకు లైన్ క్లియర్




**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ వరంగల్, సెప్టెంబర్ 18:**తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. కుటుంబాల నుంచి వేరు పడిన వారు, పెళ్లిళ్లు చేసుకున్నవారు కొత్త రేషన్ కార్డుల కోసం ఆశగా చూస్తున్నారు. ఈ నేపథ్యంలో రేషన్ కార్డు ఆశావాహులకు తెలంగాణ సర్కార్ తీపి కబురు చెప్పింది. అక్టోబర్ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని తాజాగా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సోమవారం భేటీ అయిన కేబినెట్ సబ్ కమిటీ రేషన్ కార్డుల జారీపై కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే నెల నుంచి కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయం తీసుకుంది. కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు జారీ చేసే యోచనలో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.అయితే కొత్త రేషన్ కార్డుల అర్హతపై సస్పెన్స్ కొనసాగుతోంది. కార్డుల జారీకి లబ్ధిదారుల ఆదాయ పరిమితి, అర్హతలపై నిబంధనలను పున:సమీక్షిస్తామని చెప్పడంతో ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. బియ్యం అవసరం లేని వారికి స్మార్ట్ హెల్త్ కార్డులు ఇస్తామని చెప్పడంపైనా అనుమానాలున్నాయి. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.50లక్షల్లోపు, పట్టణాల్లో రూ. 2లక్షల్లోపు ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.అలాగే 3.5 ఎకరాలలోపు తడి, 7.5 ఎకరాలలోపు మెట్ట భూమి ఉన్నవారికి మాత్రమే ఇవ్వనున్నట్లు తెలిసింది. అయితే ఏపీ, తమిళనాడు, కర్ణాటక, గుజరాత్‌లో ఆదాయ పరిమితులు పరిశీలించామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. రాష్ట్రంలోనూ పరిమితి పెంచాలా? తగ్గించాలా? ప్రస్తుత నిబంధనలే కొనసాగించాలా? అనేదానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ నెల 21న ఈ అంశంపై తుది నిర్ణయం రానుంది.ప్రస్తుతం తెలంగాణలో 89.96 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ఈసారి కొత్త రేషన్ కార్డులు, హెల్త్ కార్డులు విడివిడిగా అందిస్తామని మంత్రుల సబ్ కమిటీ వెల్లడించింది. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు, హెల్త్‌కార్డులు అందిస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డుల జారీపై తుది ప్రక్రియ నెలాఖరులోగా పూర్తి చేయనున్నట్లు తెలిసింది. సెప్టెంబర్ 21వ తేదీన మరోసారి కేబినెట్ సబ్ కమిటీ సమావేశం కానుండగా.. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక అందించనున్నారు. అక్టోబర్‌లో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందించనున్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి..భర్తకు తీవ్ర గాయలు

**మేడ్చల్:** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. యాక్టివా వాహనం పై వెళ్తున్న భార్యాభర్తలను రెడీమిక్స్ వాహనంయ వెనుక నుండి ఢీ కొట్టింది. ఘటనలో భార్య మృతి చెందాగా భర్తకు తీవ్రగాయాలు అయ్యాయి. బాధితులు మేడ్చల్ పట్టణంలోని కేఎల్ ఆర్ వెంచర్ లో నివాసం ఉంటున్న రత్నం,మాధవరావు గుర్తించారు,. . మేడ్చల్ పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారిపై ఘటన జరిగింది..

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు కు కొనసాగుతున్న స్వల్ప వరద

**నల్గోండ:** నాగార్జున సాగర్ కు వరద నీరు స్వల్పంగా కొనసాగుతోంది. రెండు క్రస్ట్ గేట్లు ఎత్తి వేసారు. ఇన్ ఫ్లో ఢ అవుట్ ఫ్లో : 71331 క్యూసెక్కులు. పూర్తిస్థాయి నీటిమట్టం: 590.00 అడుగులు. ప్రస్తుత నీటి మట్టం: 589.90 అడుగులు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం: 312.0450 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ: 311.7462 టీఎంసీలు.

## అంబెద్కర్ విగ్రహం ధ్వంసం దళిత సంఘాల అందోళన

**మెదక్:** శివంపేట (మం) కొంతాన్ పల్లిలో అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘులు అందోళనకు దిగారను. వారంతా శివంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసారు.

## జానీ మాస్టర్ ఎక్కడ...

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 18:** నేషనల్ అవార్డ్ విన్నర్, స్టార్ కొరియోగ్రాఫర్ జానీ భాషాపై నమోదైన లైంగిక వేధింపుల కేసులో విచారణ స్పీడందుకుంది. 376, 506, 323 (2) సెక్షన్ల కింద కేసు ఫైల్ చేశారు నార్సింగ్ పోలీసులు. బాధితురాలిని ఆమె ఇంట్లో మూడు గంటల పాటు ప్రశ్నించారు. తనను లైంగిక వేధించాడని.. ప్రతిఘటిస్తే అవకాశాల్లేకుండా చేస్తానని బెదిరించాడని.. మతం మార్చుకొని తనను పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేశాడని.. జానీ మాస్టర్ ఆయన భార్య తన ఇంటికి వచ్చి తనపై దాడి చేశారంటూ ఆమె చెప్పింది.. స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసి న పోలీసులు ఆమెను భరోసా సెంటర్‌కు తరలించారు.మరోవైపు జానీ మాస్టర్‌పై లైంగిక వేధింపుల ఆరోపణల క్రమంలో పార్టీ కార్యక్రమాలకు దూరంగా వుండాలని ఆదేశించింది జనసేన. ఇక తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కూడా స్పందించింది. వివాదం తేలే వరకు జానీ మాస్టర్‌ను డాన్సర్స్ అసోషియేషన్ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని ఫెడరేషన్‌ను ఆదేశించింది.ఇటు పోలీసులు.. అటు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన ప్యానెల్.. తాజా వివాదంపై విచారణ చేపడుతున్నాయి. మరి ఆయనెక్కడ? స్పందనేంటి అనేది హాట్ టాపిక్ గా మారింది. లైంగిక వేధింపుల ఆరోపణలు, కేసుపై జానీ మాస్టర్ నుంచి ఇంకా స్పందన రాలేదు. గతంలోనే ఫిల్మ్ చాంబర్‌కు జానీ మాస్టర్ వేధిస్తున్నారని ఫిర్యాదు వెళ్లింది. అప్పట్లో ఆయన ఆ మ్యాటర్‌పై స్పందించారు కూడా.. కానీ ఇప్పుడు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పేర్కొంటున్నారు.అసోసియేషన్‌కు సంబంధించి విభేదాలు, వివాదాల క్రమంలో జానీ మాస్టర్‌పై ఫిల్మ్ చాంబర్ ఏర్పాటు చేసిన ప్యానెల్‌కు ఫిర్యాదు వెళ్లింది. గత రెండు వారాలుగా పరిశీలన వుందన్నారు కమిటీ సభ్యులు. బాధితురాలు మొదట వర్క్ స్టేషన్‌లో హరాస్‌మెంట్ గురించి ఫిర్యాదు చేసిందన్నారు. అప్పట్లో బాధితురాలు సహా జానీ మాస్టర్ ఇద్దరి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశామన్నారు. కానీ లైంగిక వేధింపుల వ్యవహారం ఇప్పుడు తెరపైకి వచ్చిందన్నారు. తాజా వివాదంపై కమిటీ విచారణ కొనసాగుతుందన్నారు 90 రోజుల్లో క్లారిటీ వస్తుందన్నారు. డ్యాన్సర్స్ అసోషియేషన్ పూర్తి సహకారం అందిస్తున్నారు. ప్రతీ యూనియన్ విధిగా కంప్లైంట్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# జానీ మాస్టర్ పై చర్యలెందుకు లేవు

### బీజేపీ నేత శిల్పారెడ్డి



**హైదరాబాద్:** టాలీవుడ్ ఇండస్ట్రీలో ఓ యువతి (అసిస్టెంట్ కొరియోగరాఫర్)పై డ్యాన్స్ కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా ( జానీ మాస్టర్ ) లైంగిక వేధింపుల ఘటనను తీవ్రమైన చర్యగా భావిస్తున్నామని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి అన్నారు. ఒక యువతిని ఐదేళ్ల పాటు నరకం చూపించడంతో పాటు, వేధింపులు, దాడులకు పాల్పడటం, మతం మారాలంటూ ఒత్తిళ్లకు గురిచేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇది లవ్ జిహాద్ కేసు. హిందూ అమ్మాయిని ట్రాప్ చేసినట్లు స్పష్టంగా ఎఫ్ఐఆర్ లో నమోదు చేసినప్పటికీ కేసును నీరుగార్చేందుకు నిందితుడిపై పనికిరాని కేసులు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.

ఇంతవరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం. ఈ ఘటనకు కొందరు సినీ ఇండస్ట్రీ పెద్దలతో పాటు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే మహిళలపై అత్యాచారాలు, హిందూ మహిళలను మతం మార్చి లైంగికంగా వేధించే ఘటనలు తీవ్రమైనా.. రాష్ట్ర ప్రభుత్వం చీమకుట్టినట్లు కూడా వ్యవహరించకపోవడం సిగ్గుచేటు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. దీనికి హోంశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బాధ్యత వహించాలి×. రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు, అఘాయిత్యాలు జరుగుతున్నా హోంశాఖపై ఒక్కసాన కూడా సమీక్షించలేకపోవడంతో శాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారిందని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలను తేలికగా తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నాం. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై వేధింపులకు, లవ్ జిహాదీ చర్యలకు పాల్పడిన షేక్ జానీపై గతంలోనూ నేరచరిత్ర ఉందని, 2015లో ఓ కాలేజీలో మహిళపై దాడి కేసులో 2019లో మేడ్చల్ కోర్టు ఆరునెలల పాటు జైలుశిక్ష విధించినట్లు స్వయంగా పోలీసులే వెల్లడించారు. తాజాగా మరోసారి మహిళా డ్యాన్సర్ పై, మైనర్ గా ఉన్నప్పటి నుంచీ వేధింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఈ కేసును చులకనగా తీసుకోవడాన్ని బిజెపి మహిళా మోర్చా తీవ్రంగా ఖండిస్తోంది. ఇటువంటి చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాగం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఈ కేసును విచారణను జరిపి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును తీవ్రంగా పరిగణించి, చట్టపరంగా పారదర్శకంగా విచారణను జరిపించేలా చర్యలు తీసుకోవాలి, లేనిపక్షంలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని శిల్పా రెడ్డి హెచ్చరించారు .

# కృష్ణా, కృష్ణయ్యలను నమ్ముకున్న బీజేపీ...





**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ హైదరాబాద్, సెప్టెంబర్ 18:** నాలుగున్నరేళ్ల తర్వాత తెలంగాణలో అధికారంలోకి రావడమే టార్గెట్‌గా బీజేపీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షంగా ఎదిగి? 2028 ఎన్నికల్లో విజయం సాధించడమే టార్గెట్‌గా పావులు దుపుతున్నారు కలమం పార్టీ అగ్రనేతలు. పక్కాప్లాన్ ప్రకారం పకడ్బందీ వ్యూహరచన చేస్తున్నారు. సామాజిక సమీకరణలతో పార్టీని బలోపేతం చేయాలని భావిస్తున్న కమలనాథులు? తెరచాటుగా మంత్రాంగం నడుపుతూ ప్రత్యర్థులను దెబ్బతీయాలని వ్యూహం రచిస్తున్నట్లు చెబుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో 8 చోట్ల గెలిచిన బీజేపీ.. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాలను గెలుచుకుని 56 చోట్ల ప్రభావం చూపింది. ఇక వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రెండు రెట్ల బలం పుంజుకుని అసెంబ్లీపై బీజేపీ జెండా ఎగరేయాలని భావిస్తోంది. ఇందుకోసం బీసీలు, ఎస్సీలకు దగ్గరవ్వాలని పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో బీసీ సీఎం నినాదంతో ఆయా వర్గాలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నించిన బీజేపీ? లోక్‌సభ ఎన్నికల నాటికి ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన విధానం తీసుకుని ఎంఆర్‌పీఎస్ మద్దతు పొందింది. దీంతో మెజార్టీ నియోజకవర్గాల్లో బీజేపీకి మేలు జరిగిందని విశ్లేషణలు ఉన్నాయి.ఈ పరిస్థితుల్లో ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణను బీజేపీలో చేర్చుకోవాలనేది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్న మంద కృష్ణమాదిగ బీజేపీలోకి వస్తారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. తాను రాజకీయ పార్టీలకు దూరమని మంద కృష్ణమాదిగ చెబుతున్నా, ఆయనను ఎలాగైనా ఒప్పించాలనేది కమలనాథుల ఆలోచనగా కనిపిస్తోందంటున్నారు. ఇక ఇదే సమయంలో బీసీ నేత ఆర్.కృష్ణయ్యపైనా బీజేపీ ఫోకస్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం ఏపీ నుంచి వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్న ఆర్.కృష్ణయ్య? ఆ పార్టీని వీడతారని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి 11 మంది ఎంపీలు ఉండగా, ఇప్పటికే ఇద్దరు రాజీనామా చేశారు. ఇక మిగిలిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమయంలో ఆర్.కృష్ణయ్యను తెలంగాణ బీజేపీ అక్కున చేర్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. బీసీ సంఘాల నేతగా కృష్ణయ్యకు తెలంగాణలో గుర్తింపు ఉంది. గతంలో ఎల్‌బీ నగర్ శాసనసభ్యుడిగానూ ఆయన పనిచేశారు. ఇప్పటికే బీసీ ముఖ్యమంత్రి నినాదం తీసుకున్న బీజేపీ.. బీసీ వర్గాల నేతను ఆకర్షించడం ద్వారా? వచ్చే ఎన్నికల నాటికి బీసీ ఓటర్లను పోలరైజ్ చేసేలా అడుగులు వేస్తోందని చెబుతున్నారు.వైసీపీ ఎంపీలతోపాటు కృష్ణయ్య బీజేపీలో చేరతారా? లేక సెపరేట్‌గా తెలంగాణ బీజేపీతో కలిసి అడుగులేస్తారా? అన్నది చూడాల్సి వుందంటున్నారు. వైసీపీ ఎంపీల పార్టీ ఫిరాయింపులపై ఒకరిద్దరు ఖండించినా, ఆర్.కృష్ణయ్య మాత్రం ఇప్పటివరకు తన స్పందన తెలియజేయలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్.కృష్ణయ్య రాజకీయ అడుగులపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. మొత్తానికి ఎంఆర్‌పీఎస్ నేత కృష్ణ మాదిగ, బీసీ నేత ఆర్.కృష్ణయ్య ద్వారా మిషన్ 2028 కంప్లీట్ చేయాలనే బీజేపీ వ్యూహమే పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది. తెలంగాణలో బీసీ జనాభా ఎక్కువ.. అదే సమయంలో ఎస్సీల్లో మాదిగల ఓట్లు అధికం.. దీంతో ఈ రెండు వర్గాలు తమతో కలిసి నడిస్తే అధికారం కైవసం చేసుకోవడం పెద్ద కష్టమేమీ కానదేది కమలనాథుల వ్యూహం. అనుకున్న విధంగా అంతా పక్కాగా జరుగుతుందా? లేదా? అనేదే ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశం? ఇప్పటికే తన రాజకీయ ప్రవేశంపై మంద కృష్ణమాదిగ స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇక ఆర్.కృష్ణయ్య స్పందన ఎలా ఉండబోతోందనేది ఆసక్తికరంగా మారింది.

# భూమి లేని రైతులకుఆర్థిక సాయం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ నిజామాబాద్, సెప్టెంబర్ 18:** తెలంగాణ సర్కార్ రైతన్నలకు మరో గుడ్ న్యూస్ చెప్పనుంది. భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇచ్చే ఆలోచన చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో పర్యటించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. మీడియాతో మాట్లాడుతూ ప్రజల చేత, ప్రజల అవసరాల కోసం ఏర్పడిందే ఈ ప్రజాపాలన ప్రభుత్వం అన్నారు. భారత రాజ్యాంగం మేరకు ప్రజాపాలన నడుస్తుందన్నారు. ప్రజాస్వామ్యాని గౌరవించే ప్రతి ఒక్కరు ప్రజాపాలనను స్వాగతించాలని కోరారు.బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైందని, ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి చూశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అలాంటి పాలనా నుంచి నేడు విముక్తి పొందామన్నారు. ప్రజాపాలనలో అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామన్నారు. రైతులకు పంట బీమా, వ్యక్తిగత ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామన్నారు. దీంతో పాటు సోలార్ పంపు సెట్లతో ఆదాయం వచ్చేలా ప్రణాళికలు వేస్తున్నామన్నారు. అలాగే భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున ఇచ్చే ఆలోచన చేస్తున్నామన్నారు. ఐకేపీ ద్వారా మహిళలు ఆర్గానిక్ ఫార్మింగ్ చేసేలా కృషి చేస్తున్నామన్నారు. పక్కదారి పట్టిన దళిత బంధు యూనిట్లు తిరిగి అమల్లోకి తెచ్చే బాధ్యత అధికారులదే అన్నారు.తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇది విప్లవాత్మక నిర్ణయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఖరీఫ్ నుంచి సన్నాలకు 500 రూపాయల బోనస్ అందించనున్నట్లు మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ ఖరీఫ్ నుంచే సన్నాలకు(సన్న రకం ధాన్యం) 500 రూపాయల బోనస్ ను చెల్లించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.సన్న వడ్లకు వానాకాలం నుంచి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు రైతులకు హామీలు ఇచ్చారు. వీటిల్లో రూ.2 లక్షల రైతు రుణ మాఫీ, వరి పంటకు రూ.500 బోనస్. తాజాగా బోనస్ పై ప్రభుత్వం ప్రకటన చేసింది.

**500 బోనస్....**

తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ ఖరీఫ్ నుంచి సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇది విప్లవాత్మక నిర్ణయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఖరీఫ్ నుంచి సన్నాలకు 500 రూపాయల బోనస్ అందించనున్నట్లు మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ ఖరీఫ్ నుంచే సన్నాలకు(సన్న రకం ధాన్యం) 500 రూపాయల బోనస్ ను చెల్లించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.సన్న వడ్లకు వానాకాలం నుంచి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తామని మంత్రి ఉత్తమ్ ప్రకటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ నిలబెట్టుకుంటుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు రైతులకు హామీలు ఇచ్చారు. వీటిల్లో రూ.2 లక్షల రైతు రుణ మాఫీ, వరి పంటకు రూ.500 బోనస్. తాజాగా బోనస్ పై ప్రభుత్వం ప్రకటన చేసింది.ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి అమలుపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ సోమవారం సాయంత్రం ఎర్రమంజిల్ కాలనీలోని జలసౌదలో సమావేశం అయ్యింది. ఉపసంఘం ఛైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు దామోదర్ రాజనరసింహా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్, లోకసభ సభ్యులు మల్లు రవి, అధికారులు పాల్గొన్నారు.సుప్రీంకోర్టు తీర్పుపై కేబినెట్ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ఇప్పటికే అమలులో ఉన్న పంజాబ్, హర్యానా,తమిళనాడులో ఉపసంఘం అధ్యాయనం చేయనుందన్నారు. ఇదే విషయంలో ప్రజాభిప్రాయాలను సేకరించాలని నిర్ణయించామన్నారు. న్యాయపరమైన అంశాలలో నిపుణుల సూచనలు తీసుకుంటామన్నారు. న్యాయపరంగా ఎటువంటి ఆటంకాలు కలుగకుండా ఉండేలా పకడ్బందీగా ముందుకు వెళ్తామన్నారు.

# కేకే కల ఫలించేనా



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ కరీంనగర్, సెప్టెంబర్ 18:** కే.కే.మహేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో కలిసి జై తెలంగాణ అంటూ గళం విప్పిన లీడర్. రెండు దశాబ్దాలుగా ప్రతిపక్ష నేతగానే కొనసాగుతున్న కేకే మహేందర్‌రెడ్డికి త్వరలో మంచి రోజులు రాబోతున్నాయనే ప్రచారం ఆయన అనుచరుల్లో ఉత్సాహం నింపుతోంది. అటు కే.కే. మహేందర్‌రెడ్డికి కొత్త ఉత్తేజం తెస్తోందంటున్నారు. నాడు ఉద్యమ పార్టీగా పురుడు పోసుకున్న టీఆర్ఎస్‌తో పొలిటికల్ కెరీర్ ప్రారంభించిన కే.కే.మహేందర్‌రెడ్డి వరుసగా ఐదుసార్లు అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. రాజకీయ ప్రత్యర్థి కేటీఆర్‌తో ఢీ అంటే ఢీ అన్నట్లు తలపడుతున్న కే.కే.మహేందర్‌రెడ్డిని పట్టు వదలని విక్రమార్కుడిగా చెబుతుంటారు.తొలుత వామపక్ష విద్యార్థి సంఘాల్లో పనిచేసిన కేకే మహేందర్‌రెడ్డి.. 2009లో తొలిసారి అసెంబ్లీకి పోటీ చేయగా, కేవలం 171 ఓట్ల స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవడం వల్ల కేటీఆర్‌పై స్వతంత్రంగా పోటీ చేసి ఓటమి అంచుల వరకు తీసుకెళ్లారు. ఆ తర్వాత కేటీఆర్ నిలదొక్కుకోవడంతో కే.కే.మహేందర్‌రెడ్డికి గెలుపు పిలుపు అందలేదు. కానీ, ఆయన ఏనాడూ నిరాశ చెందలేదు. కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలుస్తూ.. కేటీఆర్‌తో అలుపెరగని పోరాటం చేస్తూనే ఉన్నారు.ఇప్పుడు పార్టీ అధికారంలో ఉండటంతో కే.కే.మహేందర్‌రెడ్డికి ఏ పదవి ఇస్తారా? అని కాంగ్రెస్ క్యాడర్ ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటికే చాలా మందికి నామినేటెడ్ పోస్టుల్లో నియమించిన పార్టీ? కే.కే.మహేందర్‌రెడ్డిని వదిలేసిందని విమర్శలు ఎదుర్కొంది. అయితే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామనే హామీతోనే వెయిటింగ్‌లో పెట్టినట్లు తాజాగా ప్రచారం జరుగుతోంది. కొద్దిరోజుల్లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాల్లో తొలి అవకాశం కే.కే.మహేందర్‌రెడ్డికే ఇస్తారని చెబుతున్నారు.రెండు దశాబ్దాలుగా గెలుపోటములతో సంబంధాలు లేకుండా రాజకీయ పోరు సాగిస్తున్న మహేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఆయన వర్గీయులు ఆశిస్తున్నారు. ఎమ్మెల్సీ హామీతో మహేందర్‌రెడ్డి కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెబుతున్నారు. రెండు దశాబ్దాలుగా చట్టసభల్లో అడుగు పెట్టాలనే తన ఆకాంక్ష త్వరలో ఫలించే అవకాశం ఉందన్న సమాచారంతో? మంచి రోజులు ఎప్పుడొస్తాయా? అని ఎదురుచూస్తున్నారట? మొత్తానికి కాంగ్రెస్ అధినాయత్వం హామీతో సిరిసిల్ల కాంగ్రెస్‌లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది.మొత్తానికి కే.కే.మహేందర్‌రెడ్డి ఎపిసోడ్ కాంగ్రెస్‌లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. రాజకీయాల్లో ఫాస్ట్ ట్రాక్‌లో పదవులు పొందిన నేతలు ఎందరో ఉన్నారు? బై పాస్‌లో వచ్చి కుర్చీ మీద కూర్చున్న నేతలు చాలా మంది కనిపిస్తుంటారు. కానీ.. ఏ పదవీ లేకుండా మహేందర్‌రెడ్డి వంటి నేతలు అరుదుగా కనిపిస్తుంటారు. ఇప్పటికైనా ఆయన నిరీక్షణ ఫలిస్తుందో? లేదో? అన్నదే ఆసక్తికరంగా మారింది. మహేందర్‌రెడ్డి కల నెరవేరాలంటే మరికొద్ది రోజులు వేచిచూడాలి

## ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

### సహకరించిన అందరికి ధన్యవాదాలు

### హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్



**హైదరాబాద్ పెన్ పవర్:**గత ఏడాది తో పోలిస్తే మూడు గంటల ముందే నిమర్జన ప్రక్రియ పూర్తి అయింది. బుధవారం ఉదయానికి అన్ని ట్రాఫిక్ జంక్షన్ లు క్లియర్ అయ్యాయని హైదరాబాద్ పోలీసు కమిషనర్ సి వి అనంద్ వెల్లడించారు.బుధవారం అయన ట్యాంక్ బండ్ పై మీడియాతో మాట్లాడారు. సీపీ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారం నిమర్జనం పూర్తి చేసాం. నెక్లెస్ రోడ్ అలాగే ఐమాక్ వద్ద గ్రౌండ్స్ లో విగ్రహాలను పార్కింగ్ ఏర్పాటు చేసి సాధారణ ప్రజలకు రూట్ క్లియర్ చేసాం. ఖైరతాబాద్ గణేష్ నిమర్జనం అనుకున్న సమయానికి పూర్తి అయింది. ఈ నిమర్జన ప్రక్రియ లో పాల్గొన్న ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది కి ధన్యవాదాలని అన్నారు.రాత్రి 10:30 కి ఓల్డ్ సిటీ లో వినాయక విగ్రహాల నిమర్జనం పూర్తి అయినాయి. ఈరోజు వర్కింగ్ డే ప్రజలకి సహకరించాలి. లేకుంటే కఠిన చర్యలు ఉంటాయి.

మంగళవారం హుస్సేన్ సాగర్ లో దాదాపు 15 వేల విగ్రహాల నిమజ్జనాలు పూర్తి అయ్యాయి. కొన్ని వాహనాల బ్రేక్ డౌన్ వల్ల కొంత ఆలస్యం అయింది . లేదంటే ఉదయం 7 గంటలకే నిమర్జన ప్రక్రియ పూర్తి అయేది.మొత్తం 11 రోజుల్లో కేవలం హుస్సేన్ సాగర్ లోనే లక్ష విగ్రహాలు నిమర్జనం పూర్తి అయ్యాయని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**తన పిల్లలను పాఠశాలలో వదిలి ఇంటికి వెళుతుండగా రోడ్డు ప్రమాదం లో ఓ మహిళ మృతి చెందింది. అంబర్పేట్ కు చెందిన నీత తన పిల్లలు నాచారం లోని జాన్సన్ స్కూల్ పాఠశాలలో వదలడానికి ఉదయం తన స్కూటి పై ఇంటికి బయలు దేరింది. నాచారం లోని హెచ్ఎంటి నగర్ వద్ద గ్యాస్ సిలిండర్ల తో వస్తున్న లారీ స్కూటిని ఢీకొట్టడంతో మహిళ లారి చక్రాల క్రింద పడి అక్కడిక్కడే మృతి చెందింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు లారి డ్రైవర్ నిర్లక్షం తో ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని భావిస్తున్నారు. డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. స్కూల్ బస్సు రాకపోవడం తో తను పిల్లలను స్కూల్ లో దింపడానికి వచ్చిందని మృతురాలి బంధువులు తెలిపారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన లారీ...

### తీవ్ర గాయాలు ఒకరు అక్కడికక్కడే మృతి

### చికిత్స కోసం తరలించగా ఆసుపత్రిలో మరొకరు మృతి





**హైదరాబాద్ పెన్ పవర్:**ద్విచక్రవాహానాన్ని, లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతిచెందగా, ఒకరికి స్వల్పగాయాలైన ఘటన పటాన్చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై అభిమాన్ తెలిపిన వివరాల ప్రకారం... పటాన్చెరు మండలం చిట్కుల్ గ్రామానికి చెందిన కూలీపని చేసే వెంకటేష్(34) పనిమీద ఇదే గ్రామానికి చెందిన రమేష్ (35), మల్లేష్ లను బైక్ పై ఎక్కించుకొని ఇస్నాపూర్ కు వచ్చి తిరిగి గ్రామానికి వెళుతున్నారు. ఎస్బీఐ బ్యాంక్ చౌరస్తాలో జాతీయ రహదారి దాటుతుండగా పటాన్చెరు నుంచి సంగారెడ్డి వైపు వెళ్లే లారీ వెనుకనుంచి వచ్చి బైకును ఢీ కొట్టింది. దీనితో ముగ్గురు కిందపడిపోగా వెంకటేష్ కు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు రమేష్ ను తొలుత పటాన్చెరు ప్రభుత్వాసుపత్రికి తలరించి, ప్రథమచికిత్స అనంతరం, సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఇక మల్లేష్ కు స్వల్పగాయాలయ్యాయి. మృతుల ఇద్దరు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించి,ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# వరదల్లో సర్వం... కోల్పోయాం ఆదుకోండి..

### 31వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు విన్నపాల వెల్లువ..



**హైదరాబాద్ పెన్ పవర్:**ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్, కు విన్నపాలు వెల్లువెత్తాయి. మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. 31వ రోజు ప్రజాదర్బార్ లో ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించిన మంత్రి.. వారి నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు ఇటీవల సంభవించిన వరదలకు తమ ఇళ్లు పూర్తిగా నీటమునిగాయని, ఇంట్లోని వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు ధ్వంసమయ్యాయని ఉండవల్లికి చెందిన సీహెచ్ శ్రీనివాస్, ఏ.సుబ్రహ్మణ్యం, ఎన్.వెంకట్రావు, సైదులు మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పరిహారం అందించడంతో పాటు ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతుల కోసం విజయవాడ లో మాదిరిగా గుంటూరు జిల్లాలోనూ ఉచిత సర్వీస్ సెంటర్ ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఆభరణాల తయారీ కోసం తాము ఇచ్చిన 630 గ్రాముల బంగారాన్ని మంగళగిరిలో పనిచేసే పశ్చిమ బెంగాల్ కు చెందిన గోబెడ్ అనే వ్యక్తి అపహరించాడని, బంగారంతో పశ్చిమ బెంగాల్ కు పారిపోయిన అతడిని అరెస్ట్ చేసి తమ బంగారాన్ని అప్పగించేలా తగిన చర్యలు తీసుకుని మంగళగిరికి చెందిన భువనగిరి బి.రవికుమార్, పి. కిరణ్, జి. నాగసాయి మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

దివ్యాంగురాలైన తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని, ఓపెన్ హార్ట్ సర్జరీ కోసం ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన వనమా అమ్ములు మంత్రి నారా లోకేష్ కలిసి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన సాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

మంగళగిరి ఆటోనగర్ లో తమ కుటుంబానికి చెందిన 5 సెంట్ల స్థలాన్ని పఠాన్ ఆలీ బాష, పఠాన్ అశోక్ అన్యాక్రాంతం చేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని మసీద్ దరియాబి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. కుమార్తె వివాహం కోసం తమ స్థలం రిజిస్ట్రేషన్ పత్రాలను అప్పటి ఆటోనగర్ ప్రెసిడెంట్ ఆలీ బాష వద్ద తనఖా పెట్టి లక్ష రూపాయలు అప్పు తీసుకున్నాం. అనంతరం అప్పు చెల్లించి తమ పత్రాలను తిరిగివ్వాలని కోరాం. ఫోర్జరీ సంతకాలతో తమ స్థలాన్ని ఇతరులకు విక్రయించి ఆలీ బాష, పఠాన్ అశోక్ అన్యాయం చేశారు. దోషులను శిక్షించి తమ స్థలాన్ని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

తన వద్ద అప్పుగా తీసుకున్న రూ.17 లక్షలను తిరిగి చెల్లించకుండా.. వైసీపీ నేత దేవినేని అవినాష్ అండతో బెదిరిస్తున్నారని ఉండవల్లికి చెందిన కూనపురెడ్డి రమేష్ మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విజయవాడకు చెందిన బీవీ సుబ్బారెడ్డి తన వద్ద రూ.17 లక్షలు అప్పుగా తీసుకున్నారని, దేవినేని అవినాష్ అనుచరులతో కలిసి తనవద్ద ఉన్న ప్రామిసరి నోట్లను, చెక్కులను బలవంతంగా లాక్కున్నారని వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదన్నారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. మంగళగిరి ఇస్లాంపేటలో నివాసముండే తమకు సొంత ఇంటి స్థలం ఉందని, శాశ్వత ఇల్లు నిర్మించుకునేందుకు తగిన ఆర్థికసాయం చేయాలని షేక్ అన్వర్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తమ ఇల్లు నీటమునిగిందని, ఇంట్లోని సామాగ్రి మొత్తం వరదల్లో కొట్టుకుపోయాయని, తగిన పరిహారం అందించి ఆదుకోవాలని వి.వరలక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. పరిశీలించి తగిన పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

డిగ్రీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం దేచర్లకు చెందిన వెలగాల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.అద్దె ఇంట్లో జీవనం సాగిస్తున్న తమకు శాశ్వత గృహం మంజూరు చేసి ఆదుకోవాలని విజయవాడకు చెందిన పైడ వాణి విన్నవించారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## పీఎస్సార్ అంజనేయులును అరెస్టు చేయాలి

### ఐపియస్ అధికారుల తీరు పై బుద్దా వెంకన్న ఫైర్

**హైదరాబాద్ పెన్ పవర్:**ముగ్గురు ఐపియస్ అధికారులు ముంబై నటిని చిత్ర హింసలు పెట్టారు. విశాల్ గున్నీ స్టేట్ మెంట్ ను బట్టి సిఎంఓ కేంద్రం గా కుట్ర జరిగింది. జగన్ ఆదేశాలను పియస్.ఆర్ ఆంజనేయులు అమలు చేశారని టీడీపీ నేత బుద్దా వెంకన్న అన్నారు. అతని ద్వారా రాణా, విశాల్ గున్నీ దుర్మార్గంగా వ్యవహరించారు. గతంలోకూడా పియస్.ఆర్ ఆంజనేయులు అనేక మందిని ఇబ్బందులు పెట్టాడు. డిసిపి రమణమూర్తి పాత్ర కూడా ఉన్నట్లు తేలింది. గున్నీ రిపోర్ట్ ఆధారంగా ఆంజనేయులు ను అరెస్టు చేసి పోలిస్ కస్టడీలోకి తీసుకోవాలి. అతన్ని విచారిస్తే అనేక వాస్తవాలు బయటకి వస్తాయి. సిఎంఓ లో జగన్ పాత్ర కూడా వెలుగులోకి వస్తుంది. ఒక ఆడపిల్లను ముగ్గురు ఐపియస్ లు హింసించారని తేలింది. తప్పు చేసిన వారు ఎవరైనా కఠినంగా శిక్షించాలి. పోలీసు అధికారుల సంఘం కూడా స్పందించాలి. ఆనాడు జగన్ చెప్పినట్లు మాట్లాడిన అధికారులు మీ పోలీసులు నిర్వాకం పై మాట్లాడరా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం లో చంద్రబాబు, నారా లోకెష్ లను అనేక సార్లు అడ్డుకున్నారు. కక్ష పూరితంగా చేసిన ఆనాటి అధికారులు పాత్ర పై విచారణ చేయించాలి. వీళ్లను వదిలేస్తే ఇలానే మళ్లీ చేస్తారు.. ద

అలా జరగకూడదు. కక్ష పూరిత రాజకీయాలు వద్దని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు మాకు చెప్పారు. మీామీద ఉన్న గౌరవంతో మేము సైలెంట్ గా ఉన్నాం. కానీ ఆ ఘటనలు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలి. పియస్.ఆర్ ఆంజనేయులు ను అరెస్టు చేసి విచారణ చేస్తే అందరూ బయటకి వస్తారు. ప్రభుత్వం ఆ దిశగా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని అన్నారు.

## బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని పరిశీలించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయ వీర్ రెడ్డి.. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యల గురించి అడిగిన ఎమ్మెల్యే... ఈ సందర్భంగా మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ పాఠశాల నూతన భవన నిర్మాణాన్ని విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల గురించి సంబంధిత ఆఇ తో ఫోన్లో మాట్లాడి పాఠశాల భవనాన్ని వచ్చే నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.. అదేవిధంగా నిర్మాణానికి సంబంధించిన పనులను సంబంధిత ఏఈ నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు..

# ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని ఆవిష్కరించిన సీఎం రేవంత్

## సూక్ష్మ, చిన్న, మధ్య తరహ పరిశ్రమలకు చేయూత

**హైదరాబాద్ పెన్ పవర్:**బుధవారం నగరంలో ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని సీఎం రేవంత్ ఆవిష్కరించారు. మాదాపూర్ శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఈ పాలసీని సీఎం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ప్రపంచదేశాలతో పోటీ పడుతున్నామంటే మాజీ ప్రధాన మంత్రులు పీవీ, మన్మోహన్ సింగ్ లు తీసుకొచ్చిన సంస్కరణలేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ ప్రధాని అయ్యాక పారిశ్రామిక విధానంలో మార్పులు తెచ్చారని కొనియాడారు.సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు సృష్టించేందుకే ఈ పాలసీని తెచ్చినట్లు ఆయన చెప్పారు. సరసమైన ధరలకు భూమిని అందించడం, ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచడం, ముడి పదార్థాల లభ్యతను అందుబాటులో ఉంచడం, నైపుణ్యం గల కార్మికుల లభ్యత మెరుగు పరచడం, నూతన సాంకేతికతను ప్రోత్సహించడం, మార్కెట్ లతో అనుసంధానత మెరుగుపరచడం వంటి అంశాలతో ఎంఎస్ఎంఈలకు దన్నుగా నిలవబోతున్నట్లు అయన పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామికి పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య 10పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నదని తెలిపారు. పాలసీ లేకుండా ఏ ప్రభుత్వమూ నడవదని.. తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేందుకే ఈ పాలసీని తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇన్సెంటివ్ హామీలను తాము నెరవేరుస్తామని సిఎం చెప్పారు.. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్బాబు, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ అధికారులు, పరిశ్రమల శాఖకు సంబంధించిన 22 అసోసియేషన్స్ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.



## బీజేపీ కార్యాలయం ఎదుట బైటాయించి మహిళా కాంగ్రెస్ ఆందోళన



**హైదరాబాద్ పెన్ పవర్:** రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన అనుచిత కామెంట్స్ కాంగ్రెస్ భగ్గుమంది. రాహుల్‌ను ఉగ్రవాదిగా నిందిస్తూ బీజేపీ నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది. దీంతో కాంగ్రెస్ నాయకులు ఢిల్లీలో ఆందోళనలు చేపట్టారు. యూత్ కాంగ్రెస్ కార్యాలయం దగ్గర మోడీ దిష్టిబొమ్మకు కార్యకర్తలు నిప్పుపెట్టి నిరసన వ్యక్తం చేశారు.బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందు సిద్ధమైన కాంగ్రెస్ కార్యకర్తలను బారికేడ్లతో పోలీసులు అడ్డుకున్నారు. ఇక, హైదరాబాద్ లోనూ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు నాంపల్లి బీజేపీ కార్యాలయం ఎదుట బైటాయించి మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలిస్తున్నారు. ఇక, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు కూడా పోలీసులు అరెస్టు చేశారు.

## బాలికను గన్‌తో బెదిరించి కదులుతున్న కారులో ఆమెపై ముగ్గురు వ్యక్తులు అత్యాచారం

**హైదరాబాద్ పెన్ పవర్:**కదులుతున్న కారులో బాలికను గన్‌తో బెదిరించి ఆమెపై ముగ్గురు వ్యక్తులు అత్యాచారం చేశారు. ఈ సంఘటన బిహార్‌లోని సహర్సా జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? సెప్టెంబర్ 14న ఓ బాలికను ముగ్గురు వ్యక్తులు గన్‌తో బెదిరించి కారులో తీసుకెళ్లారు. అనంతరం కదులుతున్న కారులో ఆమెపై ముగ్గురు సామూహిక అత్యాచారం చేశారు. తనపై సామూహిక అత్యాచారం చేశారని బాలిక సదర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి ఒకరిని అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. బాలికను ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు

## పత్తికొండలో విస్తరణకు ఏమిటి అడ్డు?




**హైదరాబాద్ పెన్ పవర్:**పత్తికొండ పాలకులకు పుట్టినిల్లే వ్యపార వ్యవహారాలకు ప్రధాన కేంద్రమే! కాని ఏం లాభం? ప్రజలకు అన్ని విషయాలలోనూ అగచాట్లే! అందులో ప్రధానమైనది ఇరుకైన మెయిన్ రోడ్డు. ఎందరో ప్రజాదరణ కలిగిన ప్రజా ప్రతినిధులను అందించిన ఈ పట్టణానికి రోడ్డు విస్తరణ ఏ నాయకుడూ ఇంత వరకూ చేయలేక పోవడం ప్రజల దురదృష్టం. మారుమూల పల్లెల్లో, చిన్నచిన్న కూడ జరిగిన రహదారి విస్తరణ, పత్తికొండ విషయంలో ఎందుకు జరగడంలో అర్థం కాని విషయం.ఏ – శక్తి,ఏ యుక్తి ఈ మంచి పనికి అడ్డు తగులుతోందో అన్నది జవాబు దొరకని ప్రశ్న లా మిగిలింది. ప్రభుత్వాలు మారుతున్నాయి, ఎన్నికల సమయంలో రోడ్డు విస్తరణ పై నేతలు ఇస్తున్న హామీలు గాల్లో కలుస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న పట్టణాలలో సైతం రోడ్డు విస్తరణ పనులు జరిగిన పత్తికొండ మెయిన్ రోడ్డుకు మోక్షం కలగలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్డు విస్తరణ పనులు జరిగే అవకాశం ఉందా లేదా అని ప్రజల్లో చర్చనీయంగా మారింది. . పత్తికొండ నియోజకవర్గం మండల కేంద్రానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. వ్యాపారం రీత్యా గ్రామాల నుండి నిరంతరం ప్రజలు రాకపోకలు చేస్తూ ఉంటారు. పత్తికొండ పట్టణంలో నిరంతరం ట్రాఫిక్ సమస్యతో అనేక ప్రమాదాలు చోటుచేసుకోవటమే కాకుండా పోలీసులకు ప్రతిరోజు ఓ సవాల్ గా ఉన్న పరిస్థితి. ఎన్నికల సమయంలో పాలకులు రోడ్డు విస్తరణ పై హామీలు కుప్పించటం తప్ప ఆచరణ మాత్రం సాధ్యం కావడం లేదు. " ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ నేతలు పత్తికొండ రోడ్డు విస్తరణపై ప్రత్యేక దృష్టిని పెట్టి సమస్య పరి స్థానికులు తో పాటుగా చుట్టుపక్క ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## ఆవుల రవాణాను అడ్డుకున్న భజరంగ్ దళ్

**హైదరాబాద్ పెన్ పవర్:**హుజుర్ నగర్ పట్టణంలోని సీతారామ్ నగర్ లో ఓ వ్యక్తి ద్వారా కోదాడ పట్టణానికి చెందిన వ్యక్తి పది అవు దూడలను కొనుగోలు చేసారు. వీటిని బొలెరో వాహనం లో విచక్ష రహితంగా కాళ్ళను తాళ్లతో కట్టి తరలిస్తుండగా బజరంగ్ దళ్ సభ్యులు పట్టుకున్నారు. ఆవు దూడలను మున్సిపాలిటీలో ఉంచారు. పోలీసులకు సమాచారం అందించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ సభ్యులు శివ మాట్లాడుతూ గతంలో కూడా చాలా సార్లు గోవులను పట్టుకొని గో శాలకు తరలించడం జరిగింది. హుజుర్ నగర్ పట్టణంలో బొలెరో వాహనంకి చుట్టూ పట్టాలు కట్టి గుట్టు చప్పుడు కాకుండా ఆవు దూడలకు తరలిస్తున్నారు. వాహనం మీద డౌట్ వచ్చి అపి చూడగా అందులో దూడలు కనిపించాయి. డ్రైవర్ ను అడగక పొంతన లేని సమాధానం చెప్పడంతో పోలీసులు సమాధానం ఇవ్వడం జరిగింది. పోలీసులు వచ్చి ఆవు దూడలను మున్సిపల్ ఆఫీస్ లో దించి వాహనం ను పోలీస్ స్టేషన్ కి తరలించారు. గతంలో చాలా సార్లు ఆవులను కొనేవాళ్ళకి చెప్పడం జరిగింది. బోలోరో వాహనం లో 10 ఆవు దూడలను తరలించారు. అవి ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్నాయి. తాళ్లతో కట్టివేయడం వల్ల కాళ్ళు వాపుకి గురైయని అన్నారు.

## నిమజ్జానానికి వెళితే?. ఇంట్లో దొంగలు పడ్డారు

**హైదరాబాద్ పెన్ పవర్:**తమ పిల్లలతో కలిసి దంపతులు వినాయకుడి నిమజ్జన ఉత్సవానికి వెళ్లారు.ఇది గమనించిన దొంగలు రాత్రి పది గంటలకే ఇంటి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డ ఘటన నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి లో చోటుచేసుకుంది. కమ్మర్ పల్లికి చెందిన ఉట్నూరు శ్రీకాంత్ ఇంట్లో నిన్న రాత్రి దొంగ లు తాళం వేసిన ఇంటిని గొల్లం పగలగొట్టి చోరికి పాల్పడ్డారు. ఇంట్లోకి చొరబడి బీరువాను పగలగొట్టి రెండు తులాల బంగారు ఆభరణాలతోపాటు 30 వేల రూపాయల నగదును దోచుకెళ్లారు. శ్రీకాంత్ రోహిణి దంపతులు ఇంటికి వచ్చి చూసరికి తాళం పగలగొట్టి ఉండడంతో దొంగతనం జరిగినట్లు గుర్తించారు. వెంటనే బాధితులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## 46అటో, కారు ఢీ? విద్యార్థి మృతి పలువురికి తీవ్ర గాయాలు

**భద్రాద్రి కొత్తగూడెం** ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ శివారులో పూసగూడెం వెళ్తున్న స్కూల్ పిల్లల ఆటోను ములకలపల్లి వైపు నుండి పాల్వంచకు వెళ్తున్న కారు బలంగా ఢీ కొట్టింది. ఘటనలో ఆటో డ్రైవర్ తో సహా ఏడుగురు పిల్లలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు 108 కు సమాచారం ఇచ్చి పాల్వంచ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పూసగూడెం పంచాయతీలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న రచ్చ ఉపేందర్ కుమారుడుజష్వంత్ (12) మృతి చెందాడు. ఆటో డ్రైవర్ తో సహా మిగతా ఆరుగురు పిల్లలకు సీరియస్ గా ఉన్నట్లు సమాచారం..మిగతావారి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొత్తగూడెం బస్టాండ్ ను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం పెన్ పవర్:** కొత్తగూడెం బస్టాండ్ మరియు డిపో కాంప్లెక్స్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా పరిశీలించారు. ఇటీవల బస్టాండ్ లో పలు సమస్యలు వెలుగులోకి రావడంతో పాటు బస్టాండ్ వర్షానికి కురుస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదే నేపథ్యంలో కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులతో బస్టాండ్ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బస్టాండ్ నిర్వహణపై కలెక్టర్ పలు సూచనలు చేశారు. బస్సులు నిలిపే ప్రాంతంలో, ప్రయాణికులు వేచి ఉండే ప్రాంతంలో ఇబ్బందులు పరిశీలించారు. దీనిపై తగు నివేదికను ఆర్టీసీ ఉన్నతాధికారులకు, ప్రభుత్వ అధికారులకు కలెక్టర్ పంపించనున్నారు.

## కూరగాయల షాపులో అగ్ని ప్రమాదం

హైదరాబాద్ పెన్ పవర్:కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడి గ్రామంలో అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో కూరగాయల షాపు దగ్ధం అయింది. గ్రామానికి చెందిన సూరిబాబు షాపు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే కూరగాయల షాపు పూర్తిగా దగ్ధమైంది.

## హోంగార్డ్స్ పరేడ్ ను తనిఖీ చేసిన రాయలసీమ రీజనల్ హోంగార్డ్స్ కమాండెంట్

హైదరాబాద్ పెన్ పవర్:నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలోని పరేడ్ మైదానంలో బుధవారం హోంగార్డ్స్ కమాండెంట్ మహేష్ కుమార్ గారు హోంగార్డ్స్ పరేడ్ తనిఖీ చేశారు.అనంతరం దర్బార్ పరేడ్ సందర్భంగా.. కమాండెంట్ మాట్లాడుతూ హోమ్ గార్డులు పోలీస్ శాఖతో పాటు పలు ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్నారని, పోలీసులతో సమానంగా విధులు నిర్వర్తిస్తూ ఉన్నతాధికారుల ప్రశంశలు అందుకుంటున్నారన్నారు. విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని. ఏదైనా సమస్య వచ్చినప్పుడు వెంటనే సబ్ డివిజన్ హోంగార్డు ఇంచార్జులకు గాని, లేదా రిజర్వ్ ఇన్స్పెక్టర్ కు గానీ, తీవ్రమైన సమస్య ఎదురైనప్పుడు. ఆర్ఐ గారి ద్వారా ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సమస్యను సకాలంలో గుర్తించి వైద్య చికిత్స తీసుకోవాలని ఆయన సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు. హోమ్ గార్డ్స్ సంక్షేమానికి చేపట్టిన చర్యలను వివరించారు.

## మెరుగైన విద్యను అందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి,హైదరాబాద్ :** విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మహా ముత్తారం మండలంలోని మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనం, కూరలను పరిశీలించారు. ఆకుకూర పప్పు, గుడ్డు వడ్డిస్తున్నట్లు తెలిపారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నిర్వహించనున్న ఈ కళాశాలలో 302 మంది నుండి 9 వరకు, 97 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల, ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. 272 విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపల్ తెలుపగా గైర్హాజరు చాలా మంది ఉన్నారని ఏదేని ఆరోగ్య సమస్యలున్నాయా అడిగి తెలుసుకున్నారు. భూపాలపల్లి నుంచి విద్యార్థులు వస్తుంటారని బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల తరచూ గైర్హాజరు అవుతున్నారని, బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని చాలా రోజులు నుండి పెండింగులో ఉన్నాయని తెలుపగా డీఈవోతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ అహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం చంద్రబాబు నాయుడు

హైదరాబాద్ పెన్ పవర్:ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు వరద బాధితులకు ఆర్థిక సహాయం ప్రకటించారు. విజయవాడలో గ్రౌండ్ ఫ్లోర్ మునిగిన వారికి రూ.25వేలు, ఫస్ట్, ఇతర ఫ్లోర్లు మునిగిన వారికి 10,000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తారు. అలాగే కిరాణా షాపులు, ఇతర చిన్న దుకాణాలు మునిగిన వారికి రూ.25వేలు, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో ఇళ్లల్లోకి నీళ్లు వచ్చిన వారికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

## విధి నిర్వహణలో ధైర్య సాహసాలు పోలీసుశాఖ ప్రతిష్టను పెంచాయి

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

హైదరాబాద్ పెన్ పవర్:గంజాయి మత్తులో బీభత్సం సృష్టించిన యువకులను ధైర్య సాహసాలతో నియంత్రించిన 2వ పట్టణ కానిస్టేబులును అభినందించిన జిల్లా ఎస్పీ విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనులో కానిస్టేబులు పి.కృష్ణ విధి నిర్వహణలో కనబర్చిన ధైర్యసాహసాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రత్యేకంగా అభినందించి, జిల్లా పోలీసు కార్యాలయంలో సెప్టెంబరు 18న ప్రశంసా పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ఆగస్టు 24న సాయంత్రం విజయనగరం పట్టణం ఫూల్ బాగ్ కాలనీ పిజి కాలేజ్ సమీపంలో కొంతమంది యువకులు గంజాయి సేవించి, మత్తులో చుట్టు ప్రక్కల ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారని డయల్ 100కు సమాచారం అందిందన్నారు. ఈ సమాచారాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో విజయనగరం 2వ పట్టణ పోలీసు స్టేషనుకు అందించగా, 2వ పట్టణ పోలీసు స్టేషను అధికారుల ఆదేశాలతో కానిస్టేబులు పి.కృష్ణ మరియు హెడ్ కానిస్టేబులు జనార్ధనరావు సమస్యను పరిష్కరించేందుకు సంఘటనా స్థలంకు వెళ్ళారు. అక్కడ కొంతమంది స్థానిక యువకులు గంజాయి సేవించి, గంజాయి మత్తులో చుట్టు ప్రక్కల ప్రజలను తూలనాడుతూ, వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు. గంజాయి మత్తులో ఉన్న వారిని నియంత్రించేందుకు కానిస్టేబులు కృష్ణ మరియు హెడ్ కానిస్టేబులు జనార్ధనరావు ప్రయత్నించగా, మద్యం, గంజాయి మత్తులో ఉన్న వారు పోలీసులపై దాడికి ప్రయత్నించగా, కానిస్టేబులు పి.కృష్ణ తన ప్రాణాలను లెక్క చెయ్యకుండా, వారితో తలపడి, గంజాయి మత్తులో ఉన్న ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకొని, 2వ పట్టణ పోలీసు స్టేషనులకు తరలించారని జిల్లా ఎస్పీ తెలిపారు. విధి నిర్వహణలో తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమర్థవంతంగా వ్యవహరించి, పోలీసుశాఖ ప్రతిష్టను ఇనుమడింప జేయడమే కాకుండా గంజాయి, మద్యం మత్తులో ఉన్న యువకులను అక్కడ నుండి చెదరగొట్టి, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చేసి, పోలీసులపై తిరుగుబాటు చేసిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్న కానిస్టేబులు పి.కృష్ణను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తన కార్యాలయానికి పిలిచి, ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసాపత్రాన్ని అందజేసారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఇదే తరహాలో విధులు నిర్వహించి, పోలీసుశాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప జేయాలని కానిస్టేబులు పి.కృష్ణను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభిలషించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మతం మారాలంటూ ఒత్తిళ్లకు గురిచేయడం దారుణం

ఇంతవరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం

రాష్ట్రము లో శాంతిభద్రతల పరిస్థితి రోజురోజుకు మరింత దిగజారుతున్నాయి

ఒత్తిళ్లకు తలొగ్గకుండా కేసు విచారణను జరిపి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి డిమాండ్



హైదరాబాద్ సెప్టెంబర్ 18 టాలీవుడ్ ఇండస్ట్రీలో ఓ యువతి (అసిస్టెంట్ కొరియోగ్రాఫర్)పై డ్యాన్స్ కొరియోగ్రాఫర్ షేక్ జానీ బాషా ( జానీ మాస్టర్ ) లైంగిక వేధింపుల ఘటనను తీవ్రమైన చర్యగా భావిస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి పేర్కొన్నారు.ఓ యువతిని ఐదేళ్ల పాటు నరకం చూపించడంతో పాటు, వేధింపులు, దాడులకు పాల్పడటం, మతం మారాలంటూ ఒత్తిళ్లకు గురిచేయడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.. ఇది లవ్ జిహాద్ కేసు. హిందూ అమ్మాయిని ట్రాప్ చేసినట్లు స్పష్టంగా ఎఫ్ఐఆర్ లో నమోదు చేసినప్పటికీ కేసును నీరుగార్చేందుకు నిందితుడికి పనికిరాని కేసులు పెట్టడం ఏంటి..? ఇంతవరకు నిందితుడిని అరెస్టు చేయకపోవడం దుర్మార్గం. ఈ ఘటనకు కొందరు సినీ ఇండస్ట్రీ పెద్దలతో పాటు అధికార పార్టీ నాయకుల అండదండలు ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలో ఇప్పటికే మహిళలపై అత్యాచారాలు, హిందూ మహిళలను మతం మార్చి లైంగికంగా వేధించే ఘటనలు తీవ్రమైనా.. రాష్ట్ర ప్రభుత్వం చీమకుట్టినట్లు కూడా వ్యవహరించ కపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి. దీనికి హోంశాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలి×. రాష్ట్రంలో ఎన్నో అరాచకాలు, అఘాయిత్యాలు జరుగుతున్నా హోంశాఖపై ఒక్కసారి కూడా సమీక్షించలేకపోవడంతో శాంతిభద్రతల పరిస్థితి మరింత దిగజారిందని విమర్శిం చారు.రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలను తేలికగా తీసుకోవడాన్ని తీవ్రంగా పరిగణి స్తున్నా మన్నారు.అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ పై వేధింపులకు, లవ్ జిహాదీ చర్యలకు పాల్పడిన షేక్ జానీపై గతంలోనూ నేరచరిత్ర ఉందని, 2015లో ఓ కాలేజీలో మహిళపై దాడి కేసులో 2019లో మేడ్చల్ కోర్టు ఆరునెలల పాటు జైలుశిక్ష విధించినట్లు స్వయంగా పోలీసులే వెల్లడించారు. తాజాగా మరోసారి మహిళా డ్యాన్సర్ పై, మైనర్ గా ఉన్నప్పటి నుంచీ వేధింపులకు పాల్పడినట్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఈ కేసును చులకనగా తీసుకోవడాన్ని బిజెపి మహిళా మోర్చా తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఇటువంటి చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రా గం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఈ కేసును విచారణను

జరిపి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును తీవ్రంగా పరిగణించి, చట్టపరంగా పారదర్శకంగా విచారణను జరిపించేలా చర్యలు తీసుకోవాలి, లేనిపక్షంలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని శిల్పా రెడ్డి హెచ్చరించారు .